
బోరబండ స్వరాజ్‌నగర్ శ్రీహరిహర క్షేత్రం స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు


సనత్‌నగర్‌లోని హనుమాన్ ఆలయంలో లక్ష కుంకుమార్చన, లక్ష గాజులతో దుర్గాదేవికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు


గాయత్రిహిల్స్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమను దర్శించుకున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు


బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో దుర్గాదేవిని దర్శించుకుంటున్న పాట్నా హైకోర్టు జస్టిస్ అన్నపూర్ణ చక్రవర్తి

శక్తి స్వరూపిణిని భక్తితో కొలిచి

హనుమాన్ ఆలయంలో లక్ష కుంకుమార్చన

బంజారాహిల్స్/యూసుఫ్‌గూడ/బేగంపేట/బోరబండ/ఎర్రగడ్డ/పంజాగుట్ట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం సనత్‌నగర్‌లోని హనుమాన్ ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య దుర్గాదేవికి మహిళలు లక్ష కుంకుమార్చన, లక్ష గాజులతో పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, సుమంగళి పూజ నిర్వహించినట్లు పూజారులు తెలిపారు. ఈ పూజల్లో ఆలయ ఈవో సత్యనారాయణ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లిని కనకదుర్గాదేవీగా అలంకరించారు. గాయత్రిహిల్స్‌లో మహాఅన్నదానం చేశారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ(జలమండలి) ట్రేడ్ యూనియన్స్ జేఏసీ చైర్మన్ మొగుళ్ల రాజిరెడ్డి టీజేఈయూ అధ్యక్షుడు సి.సతీష్ కుమార్‌తో కలిసి నగరంలోని జలమండలి వివిధ సెక్షన్లలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు శ్రవణ్ కుమార్, ఎండీ జహంగీర్, రాఘవేంద్రరాజ్, బి.దేవేందర్, ఈ.చంద్రశేఖర్, ఎం.రాజా, లక్ష్మణ్ యాదవ్, హసిం, నరసింహారెడ్డి, బి.రాంచందర్, గౌస్ పాషా, మొగులయ్య, అనిల్, రఘు పాల్గొన్నారు.


కనకదుర్గాదేవీగా దర్శనమిచ్చిన జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి


ఎర్రగడ్డలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, జయంత్, సెబాస్టియన్, శ్రీరామ్, శివకుమార్, బాలకృష్ణ తదితరులు


శ్రీరామ్ నగర్ కూడలిలో హైందవసేన, నవయుగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో పూజలు చేసిన వీహెచ్‌పీ తెలుగు రాష్ట్రాల ప్రాంత ప్రచారక్ సత్యంజీ, రాష్ట్ర కార్యదర్శి రమేష్‌జీ


నందినగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమ వద్ద పూజాధికాలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, రాములు చౌహాన్

లక్ష్మీనరసింహనగర్ కట్ట మైసమ్మ ఆలయంలో పూజలు చేసిన బీఆర్‌ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, నాయకులు సంతోష్, నర్సింగ్‌దాస్, సత్యనారాయణ




ఖైరతాబాద్ ఏడుగుళ్ల దేవాలయంలో చండీయాగం చేస్తున్న భక్తులు


కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీలోని దుర్గామాత మండపంలో శ్రీ గితిక కూచిపూడి భరతనాట్యం ఆధ్వర్యంలో భరతనాట్యం ప్రదర్శించారు. కాలనీ అధ్యక్షుడు నాగళ్ల నరసింహారావు, సభ్యులు బీఆర్ చౌదరి, రత్న, దీన, అనూష, భార్గవి పాల్గొన్నారు


ఎస్పీఆర్ హిల్స్ టి.అంజయ్య నగర్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో పూజలకు హాజరైన ఏఐసీసీ కో-ఆర్డినేటర్ డా.పి.వి.రవిశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రహ్మత్ నగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు శివ


శ్రీనగర్‌కాలనీ వేంకటేశ్వర భ్రమరాంభ మల్లిఖార్జునస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారిని ముత్యాల పందిరిపై ఊరేగిస్తున్న ఆలయ నిర్వాహకులు

అమ్మానాన్న కష్టం తెలియాలి

● గ్రూప్-1 81వ ర్యాంకర్ సుమంత్


మండల సుమంత్

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తండ్రి టీవీ మెకానిక్. తల్లి గృహిణి. తండ్రి కష్టాన్ని చిన్ననాటి నుంచి చూసిన కొడుకు కష్టపడి చదివి గ్రూప్-1 అధికారి అయ్యాడు. మంచిర్యాల జిల్లాకు చెందిన మండల సుమంత్ 2024లో గ్రూప్-4 ఉద్యోగం సాధించాడు. యూసుఫ్‌గూడ సర్కిల్-19లో జూనియర్ అసిస్టెంట్‌గా విధుల్లో చేరాడు. అయినా, సంతృప్తి చెందకుండా ప్రణాళికాబద్ధంగా కష్టపడి చదివాడు. ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో 81వ ర్యాంక్ సాధించాడు. మంగళవారం యూసుఫ్‌గూడ వార్డు కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమంత్‌కు అభినందన సభ ఏర్పాటు చేసి సన్మానించారు. ఈ సందర్భంగా రజనీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు తయారయ్యే విద్యార్థులు, అధికారులు సుమంత్ పట్టుదలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సుమంత్ మాట్లాడుతూ ఏ స్థాయిలో ఉన్నా మూలాలను మరవద్దని, పేదలకు న్యాయం చేయాలని, అమ్మానాన్న కష్టాన్ని తెలుసుకొని మరింత కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.


జీహెచ్‌ఎంసీ ప్రధానకార్యాలయంలో మంగళవారం పదవీవిరమణ పొందిన 19 మంది అధికారులు, ఉద్యోగులను జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అధికారులు శాలువా, పూలదండలతో ఘనంగా సత్కరించారు


పదవీ విరమణ పొందిన నిమ్స్ ఉద్యోగులను సన్మానిస్తున్న ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతివీర్

నిమ్స్‌లో ఉద్యోగుల పదవీ విరమణ

నిమ్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రి ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. పాత ఓపీడీ భవనం తొలి అంతస్తు లెర్నింగ్ సెంటర్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతివీర్ వారిని ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందిన వారిలో డాక్టర్ పి.ఉషారాణి, ఎస్.అంజలిదేవి, అప్పారి శ్రీధర్, ఎం.రమేష్ ఉన్నారు. కార్యక్రమంలో డా.మౌనిక, ఫయాజ్, ఫైనాన్స్ ఆఫీసర్ మోహన్,అసిస్టెంట్ రిజిస్ట్రార్లు దయాకర్, సుజాత, ఉమేష్, ఏఎన్ జ్యోతిశైలజ, పీఆర్వో సత్యగౌడ్, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, భరత్ భూషణ్, శాంతి, నర్సింగ్ యూనియన్ నేతలు ఆశాలత, కేజియా ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

పనిమనిషిపై దూషణ.. దాడి

● నటి డింపుల్‌హయాతి దంపతులపై కేసు

బంజారాహిల్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పనిమనిషిని దూషించడమే కాకుండా దాడి చేసేందుకు యత్నించిన సినీనటి డింపుల్ హయాతి దంపతులపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిస్సా రాయగడ జిల్లాకు చెందిన ప్రియాంక బిబర్ పనికోసం నగరానికి వచ్చింది. ఏజెంట్ ద్వారా షేక్‌పేట వెస్ట్‌వుడ్ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న సినీనటి డింపుల్ హయాతి, డేవిడ్ దంపతులు ఉంటున్న ఇంట్లో పనికి కుదిరింది. అక్కడ పనిచేయడం ప్రారంభించిన నాటి నుంచి డింపుల్, డేవిడ్ ప్రియాంకను దూషిస్తూ, అవమానిస్తూ, సరైన ఆహారం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టేవారు. ఈనెల 29న ఇంట్లో కుక్క అరిచిందని దాన్ని చూసుకోవడం రాదా అంటూ భార్యభర్తలు దూషించారు. అంతే కాకుండా ఆమె పడుకున్న దుస్తులు తొలగించి కొట్టేందుకు యత్నించారు. వారి దౌర్జన్యాన్ని సెల్‌ఫోన్‌లో రికార్డు చేసేందుకు ప్రయత్నించగా లాక్కొని పగలగొట్టారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు డింపుల్, డేవిడ్‌లపై బీఎన్ఎస్ 74, 79, 351(2), 324(2) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసులపై దాడి

● ఛానెల్ విలేకరితో పాటు నలుగురిపై కేసు

బంజారాహిల్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి వరకు మద్యం తాగుతూ చుట్టుపక్కల వారిని ఇబ్బంది పెట్టడమే కాకుండా అడ్డుకునేందుకు వచ్చిన పోలీసులపై దాడి చేసిన ఛానెల్ విలేకరితోపాటు మరో నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 29న అర్ధరాత్రి బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.2 అరోరకాలనీలో ఓ ఇంటిపై 20 మందికి పైగా మద్యం తాగుతూ రోడ్లపై సీసాలను విసురుతున్నట్టు డయల్ 100కు ఫిర్యాదు అందింది. వెంటనే ఎస్ఐ సంధ్యారాణి, కానిస్టేబుల్ భరత్‌కుమార్ అక్కడకు చేరుకున్నారు. టెర్రస్ మీదకు వెళ్లేందుకు ప్రయత్నించగా మద్యం తాగుతున్న వారు పోలీసులపై కుక్కలను వదిలారు. కొద్దిసేపటికి పోలీసులు అపార్ట్‌మెంట్‌పైకి చేరుకోగా మద్యం మత్తులో ఉన్న కొంతమంది తమ పార్టీలోకి ఎలా వస్తారంటూ ప్రశ్నించారు. అంతటితో ఆగకుండా దాడి చేయడంతో కానిస్టేబుల్ భరత్‌కుమార్ చేతికి గాయమైంది. కొద్దిసేపటికి పోలీసులను చుట్టుముట్టిన కొందరు యూనిఫాం తీసేసి అవమానిస్తామంటూ బెదిరించారు. పోలీసుల ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కుమార్ అనే ఓ ఛానెల్ విలేకరితో పాటు అజయ్, శివ, రవి సహా మరికొందరిపై విధులకు అడ్డంకులు కలిగించడం, బెదిరించడం, దుర్భాషలు మాట్లాడినందుకు 121(1), 126(2), 291, 292, 352, 189(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.


ఖైరతాబాద్ గణపతి ప్రాంగణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బంజారాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రిలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో వైద్యులు, సిబ్బంది




ఎన్‌టీఆర్ మార్గంలో మహిళలతో వచ్చి బతుకమ్మ ఆడుతున్న కార్పొరేటర్ విజయారెడ్డి


ద్వారకాదాస్ కాలనీలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో కాంగ్రెస్ నేత రమేష్

ఘనంగా సద్దుల బతుకమ్మ


పద్మాలయ అంబేద్కర్‌నగర్‌లో బతుకమ్మ వేడుకల్లో భాగంగా మహిళా పోలీసులను సన్మానిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుధాకర్‌రెడ్డి


జెక్ కాలనీలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరైన ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందినిని సన్మానిస్తున్న కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ/బేగంపేట/ఖైరతాబాద్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు బతుకమ్మ ఆడిపాడారు. కేర్ ఆస్పత్రులోని అన్ని యూనిట్లలో బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఖైరతాబాద్ భారీ గణపతి ప్రాంగణంలో ఏర్పాటైన దుర్గామాత మండపం వద్ద ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జరిగాయి. అందంగా పేర్చిన బతుకమ్మలకు, పాటలు పాడిన వారికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ నాయకురాలు వీణామాధురి, ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరి రాజ్ కుమార్, కన్వీనర్ సందీప్ రాజ్ చీరలు, కుంకుమ భరిణిలు, గణేశ్ మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బాల్ కుమార్, రాచప్ప, నడికుడి రాజ్‌కుమార్, సతీష్ పాల్గొన్నారు. హుస్సేన్ సాగర్ గంగమ్మ ఆలయం వద్ద దివంగత నేత పీజేఆర్ నిర్మింపజేసిన బతుకమ్మ ఘాట్ సమీపంలో పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఫౌండేషన్ చైర్మన్, కార్పొరేటర్ విజయారెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు బహుమతులు, చీరలు అందజేశారు.


బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఎర్రగడ్డ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం ఎర్రగడ్డలోని షంషీర్ ఫంక్షన్ హాల్‌లో డివిజన్‌కు సంబంధించిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంత విధ్వంసం జరిగిందో ప్రజలకు చెప్పాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమం, అభివృద్ధిని గుర్తు చేయాలన్నారు. ఈనెల 5 నుంచి ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మెల్సీ సలీం, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సతీష్ అరోరా, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత

హైదర్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లోని అక్షయ విద్యా కమ్యూనిటీ లెర్నింగ్ అండ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్‌లో మాలవ్య శిక్షా సేవా ప్రకల్ప యోజన కింద బస్తీ ప్రాంతాల పేద విద్యార్థులకు మంగళవారం స్కాలర్‌షిప్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాలవ్య మిషన్ హైదరాబాద్ అధ్యక్షుడు పదంచంద్ జైన్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులను గుర్తించడంలో అక్షయ విద్యా ఫౌండేషన్ సహాయం అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

బస్తీల అభివృద్ధికి ప్రాధాన్యం : వివేక్ వెంకటస్వామి

బోరబండ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పేదలు అధికంగా నివసించే బస్తీలను అభివృద్ధి చేసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్‌లోని వివిధ బస్తీల్లో రూ.15.23 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డితో కలిసి మంత్రి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.150 కోట్లతో వివిధ పనులు చేపడుతున్నామని, కేవలం రహ్మత్‌నగర్ డివిజన్‌లోనే రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజారుద్దీన్, వి.నవీన్ యాదవ్, బి.భవానీశంకర్, జె.పి.జ్ఞానేశ్వర్, గ్యార నాగరాజు, పి.అండాలు, వివిధ బస్తీల నాయకులు వి.యాదయ్య, శాంతికుమార్, సయ్యద్ షరీఫ్, సింగారి శ్రీనివాస్, సి.కేశవులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి


కళ్యాణ్‌నగర్ వెంచర్ త్రీలో భోజనం వడ్డిస్తున్న దృశ్యం


మింట్ కాంపౌండ్‌లో మధ్యాహ్న భోజనం కోసం క్యూలో పేదలు

ఇందిరమ్మ క్యాంటీన్లకు వచ్చి వెనుతిరిగిన పేదలు

ఖైరతాబాద్/ఎర్రగడ్డ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తొలి రోజున నోరూరించే అల్పాహారాలను రుచి చూపించిన ఇందిరమ్మ క్యాంటీన్లు రెండో రోజు ఒక అల్పాహారం మాత్రమే అందించారు. అదీ కేవలం 150 మందికి వడ్డించి మూసేశారు. దీంతో ఉదయం 9 గంటలలోపే వచ్చిన అల్పాహారం అయిపోవడంతో చాలామంది పేదలు తిరిగి వెళ్లిపోవడం కనిపించింది. మోతీనగర్, ఖైరతాబాద్ మింట్‌కాంపౌండ్‌లలో ఇదే పరిస్థితి కనిపించింది. ఈ రెండు కేంద్రాల వద్ద ఉదయం టిఫిన్లు, మధ్యాహ్నం భోజనం చేసిన వారిని పలుకరించగా, కనీసం రెండు అల్పాహారాలు, మధ్యాహ్నం భోజనంలో మరో కర్రీ పెడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అధికారులు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


బోరబండ సైట్-3 కాలనీలో ఇందిరమ్మ క్యాంటీన్‌ను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ ముస్తఫాతో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ ఎం.డి.బాబా ఫసియుద్దీన్

ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బేగంపేట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమ విజ్ఞప్తి చేశారు. మంగళవారం నీలిమను బేగంపేట మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బుషారా హమీద కలిశారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని నీలిమ కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చూడాలని కోరారు.


నీలిమను కలిసిన బుషారా హమీద

శుభాకాంక్షలు



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రేమ్ కిరణ్ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ తన నివాసంలోని కార్యాలయంలో ప్రేమ్ కిరణ్‌ను శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

- తిరుమలగిరి, ఆంధ్రజ్యోతి

తాగునీటి పనుల పరిశీలన : ఎమ్మెల్యే

సికింద్రాబాద్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బాలంరాయి, బోయినపల్లిలలో హెచ్‌ఎండీఏ నిర్మిస్తున్న నూతన తాగునీటి సంపుల నిర్మాణ పనులను స్థానిక శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేశ్ మంగళవారం పరిశీలించారు. కంటోన్మెంట్ బోర్డు వాటర్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ శశాంక్‌లతో కలిసి పనుల పురోగతి తెలుసుకున్నారు. హెచ్‌ఎండీఏ అధికారులకు ఫోన్ చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం శ్రీగణేష్ మాట్లాడుతూ బాలంరాయిలో గతంలో ఉన్న 5 లక్షల గ్యాలన్లకు గాను 6.5లక్షల గ్యాలన్లు, బోయినపల్లిలో 2లక్షల గ్యాలన్ల సామర్థ్యంతో కూడిన సంపులు నిర్మిస్తున్నామని, వీటి కోసం రూ.5 కోట్ల 20లక్షలు వెచ్చిస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక ఎంజీడీ నీటిని అధికంగా కంటోన్మెంట్‌కు కేటాయించిందని, భవిష్యత్తులో కంటోన్మెంట్ వాసులకు నీటి కష్టాలు లేకుండా చూస్తామని తెలిపారు.

ప్రపంచం మెచ్చిన నేత నరేంద్ర మోదీ: రవిప్రసాద్ గౌడ్

బౌద్ధనగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రపంచం మెచ్చిన నేత ప్రధాని నరేంద్రమోదీ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్ అన్నారు. కొండాపూర్ హైటెక్స్‌లో జరుగుతున్న మేరా దేశ్ పహేల్- ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్రమోదీ కార్యక్రమానికి బౌద్ధనగర్ డివిజన్ నుంచి భారీగా కార్యకర్తలు తరలివెళ్లారు. బీజేపీ బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు సాయిప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, శ్యామ్, అగుల్ల శ్రీను, నీలేష్, రమణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేలో 51 మంది ఉద్యోగ విరమణ

చిలకలగూడ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్‌లో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 51మంది ఉద్యోగులు మంగళవారం పదవీ విరమణ చేసిన సందర్భంగా ఉద్యోగులకు వీడ్కోలు పలుకుతూ సికింద్రాబాద్‌లోని రైల్వే కార్యాలయాలు సందడిగా మారాయి. హెడ్ క్వార్టర్స్, సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్లతో పాటు లాలాగూడ వర్క్‌షాపులో వీరు విధులు నిర్వహించారు. రావాల్సిన గ్రాట్యూటీ, పీఎఫ్, ఇన్సూరెన్స్‌లను వారి బ్యాంక్‌ఖాతాల్లో జమచేస్తూ, వారికి అందే పెన్షన్ వివరాల పత్రాలు అందజేశారు.

ఈఎంఐలు చెల్లించలేక.. ఆత్మహత్య

ఆకివీడు, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అమెజాన్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం.. నెలకు రూ.65 వేలు జీతం. హైదరాబాద్, ఏలూరుల్లో ఇళ్లు కొనుగోలు చేశాడు. మూడు నెలల క్రితం ఉద్యోగం పోయింది. నాలుగు నెలలుగా ఈఎంఐలు చెల్లించకపోవడంతో ఒత్తిడి పెరిగింది. ఫలితంగా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణలోని సికింద్రాబాద్‌కు చెందిన పాలకుర్తి సంతోష్‌కుమార్ చదువుకునే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడుకు చెందిన కీర్తనను ప్రేమించి 2018లో పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు. సంతోష్‌కుమార్ హైదరాబాద్‌లోని అమెజాన్ కంపెనీలో ఉద్యోగం చేసేవాడు. హైదరాబాద్‌లో ఒకటి, ఏలూరులో రెండు బిల్డింగ్‌లు కొనుగోలు చేశాడు. బ్యాంకులకు సుమారు రూ.55 వేలు ఈఎంఐలు చెల్లిస్తున్నాడు. కొంత మొత్తాన్ని ఆయన తండ్రి, మామగారు సర్దేవారు. ఈ క్రమంలో వర్క్ ఫ్రం హోం చేసుకునేందుకు ఇటీవల కుటుంబ సమేతంగా అత్తగారింటికి ఆకివీడు వచ్చాడు. అయితే మూడు నెలలు క్రితం అమెజాన్ నుంచి సంతోష్‌కుమార్‌ను తొలగించారు. బ్యాంకులకు ఈఎంఐలు చెల్లించలేకపోవడంతో ఒత్తిడి పెరిగింది. దీంతో మంగళవారం తెల్లవారుజామున ఇంటి వరండాలో సంతోష్‌కుమార్(35) మెడకు చీర బిగించుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చనిపోయే ముందు సెల్ఫీ సూసైడ్ వీడియోను భార్యకు పంపించాడు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. సంతోష్‌కుమార్ తల్లిదండ్రులు సికింద్రాబాద్ నుంచి ఆకివీడుకు బయలుదేరారు. తల్లిదండ్రులు వచ్చిన అనంతరం కేసు నమోదు చేస్తామని ఎస్ఐ హనుమంతు నాగరాజు తెలిపారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యం



అభిషేక్ (ఫైల్)

బౌద్ధనగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఓ యువకుడు ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్‌నగర్‌లో నివసించే జ్యోతికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు కె.అభిషేక్(22) విద్యార్థి. తల్లి పని నిమిత్తం బంధువుల ఇంటికి ఏలూరు వెళ్లి తిరిగి ఇంటికి రాగా ఇంట్లో పెద్ద కుమారుడు అభిషేక్ కనిపించలేదు. సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ రావటంతో పలుచోట్ల గాలించిన ఫలితం లేదు. తన కుమారుడు కనిపించటం లేదని సోమవారం రాత్రి తల్లి జ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్‌లో డబ్బులు కోల్పోయి ఇంటి నుంచి వెళ్లిపోయిన సందర్భాలున్నాయని తల్లి ఫిర్యాదులో పేర్కొంది.

మరో ప్రాంతంలో బాలుడు



రాహుల్ (ఫైల్)

ఆడుకోవటానికి బయటకు వెళ్లిన ఓ బాలుడు అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మైలార్‌గడ్డలో ఉండే ఎం.శివపార్వతి కుమారుడు రాహుల్(13) సరిగా మాట్లాడలేడు. సెప్టెంబరు 28వ తేదీ రాత్రి ఏడుగంటల సమయంలో రాహుల్ ఆడుకోవటానికి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పలుచోట్ల వెతికిన ఫలితం లేకపోవటంతో తన కుమారుడు కనిపించటం లేదని సోమవారం రాత్రి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



దుర్గాదేవీ అలంకరణలో అమ్మవారు



ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో దుర్గాదేవీ అలంకారంలో అమ్మవారు



ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో పూజలు చేసిన మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, ఆలయ ఫ్యామిలీ ట్రస్టీ సురిటి రామేశ్వర్, బీజేపీ నాయకులు వి. దయానందరావు, ఆకుల ప్రతాప్, ఆకుల రమేష్, బల్వంత్



కళాసీగూడ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న రాంగోపాల్‌పేట్ మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వంజరపు ఆంజనేయులు.

దుర్గాదేవీ నమోస్తుతే

వైభవంగా కొనసాగుతున్న శరన్నవరాత్రులు

బౌద్ధనగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): బౌద్ధనగర్, సీతాఫల్‌మండి డివిజన్లో నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. మంగళవారం కనకదుర్గ ఆలయంలో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ చైర్మన్ కొట్ల ధరణీధర్, ప్రధానార్చకులు శ్రీనివాసపంతులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. మేడిబావి ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో అమ్మవారు దుర్గాదేవీ అలంకరణలో దర్శనం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ చైర్మన్ పరికిబండి కళాప్రకాశ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. నాయకులు కొండల్ వేంకటేశ్వరరావు, రాచమల్ల సంగీత్, అనిల్‌కుమార్, వైవీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. సీతాఫల్‌మండి ఇందిరానగర్‌కాలనీలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపంలో బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి పూజలు చేశారు. సందీప్ ముదిరాజ్, హన్మంతు, రాజేష్, నాగారం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. వారాసిగూడలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపంలో బీఆర్ఎస్ నాయకులు బెజ్జంకి రాజేష్, బచ్చు విజయ్, సంపత్ తదితరులు పూజలు చేశారు.



కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో దుర్గాదేవి పూజలో పాల్గొన్న కంటోన్మెంట్ ముఖ్యకార్యనిర్వహణాధికారి డి.మధుకర్‌నాయక్, జాయింట్ సీఈఓ ఆషిఫ్, హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్ తదితరులు



వారాసిగూడలో దుర్గామాత మండపంలో పూజలు చేసిన బీఆర్ఎస్ నాయకుడు బెజ్జంకి రాజేష్



అడ్డగుట్టలోని బీఎస్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయంలో దుర్గామాత పూజలో పాల్గొన్న బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు సిహెచ్ కన్నాభిరాం, ఉద్యోగులు



కనకదుర్గ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



కళాసీగూడలో దుర్గాదేవి మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కాశికె కిరణ్మయి కిశోర్



మేడిబావి ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ తదితరులు



బాపూజీనగర్‌లోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, అజిత్‌కల్యాణ్, ప్రేమ్ ముదిరాజ్, రామారావు, నర్సింహ, శ్రీకాంత్, మారుతీ గౌడ్, రాజేష్‌యాదవ్, సదానందలు

పీహెచ్‌డీ అడ్మిషన్లలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

- ఓయూ విద్యార్థి సంఘాల డిమాండ్

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ కేటగిరి-2లో సీటు మ్యాట్రిక్స్ విధానం ద్వారా చేపట్టిన అడ్మిషన్ల ప్రక్రియలో జరిగిన తప్పులను సవరించి, మొత్తం అడ్మిషన్ల ప్రక్రియలో మొదటి రోస్టర్ నుంచి చివరి రోస్టర్ వరకు ఎస్సీ వర్గీకరణను సంపూర్ణంగా అమలు చేయాలని ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓయూ రిజిస్ట్రార్ నరేష్‌రెడ్డి, ఓఎస్‌డీ జితేందర్ నాయక్‌లకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ ఓపెన్ కేటగిరీలో ఇచ్చిన సీట్లను రద్దుచేసి వర్గీకరణ ప్రకారం నియామకాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొదటి 10 లోపు ఎస్సీ రోస్టర్ పాయింట్లు ఉన్న సీట్లలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయకుండా కేవలం ఎస్సీ ఓపెన్ కేటగిరి పద్ధతిలో భర్తీ చేయడం ద్వారా మాదిగ విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ లేకుండా అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టడం సుప్రీంకోర్టు తీర్పుకు, రాజ్యాంగ స్ఫూర్తికి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గం చట్టానికి పూర్తి విరుద్ధమని పేర్కొన్నారు. ఇదంతా ఎస్సీలలో ఒక వర్గం విద్యార్థులకే లబ్ది చేకూర్చేలా ఉందని, ఎస్సీ ఓపెన్ కేటగిరీలో భర్తీ అయిన సీట్లలో కూడా ఇలాగే ఉందని ఆరోపించారు. ఈ తప్పులను పూర్తిగా సరిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, టీఎస్సీ జాక్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ, భీమ్ ఆర్మీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తీగల శివ, ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి మాదిగ, టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చౌట గణేష్, రీసెర్చ్ స్కాలర్ ఎర్ర స్వామి, దావు ఆదిత్య మాదిగ, చేరిపెల్లి అశోక్ మాదిగ, పానుగంటి సతీష్ కుమార్ పాల్గొన్నారు



రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

జర్మనీలో నా భర్త ఆచూకీ కనిపెట్టండి!

- తాను, కూతురు ఇండియాకు వచ్చేలా చూడండి
- ప్రజావాణిలో ఓ మహిళ కెనడా నుంచి వినతి

హైదరాబాద్/బేగంపేట్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తన భర్త చెప్పాపెట్టకుండా ఇంటి నుంచి జర్మనీకి వెళ్లిపోయాడని.. కెనడాలో నివాసముంటున్న మహిళ ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. భర్త ముజామిన్ గులాబ్ నాయక్ ఆచూకీ కనిపెట్టి న్యాయం చేయాలని కోరుతూ.. షబానా నస్రీన్ అహ్మద్ అనే మహిళ మంగళవారం ఓల్డ్ మలక్‌పేట్‌లో ఉంటున్న తన తల్లి ద్వారా వినతిపత్రం ఇప్పించింది. హైదరాబాద్‌కు చెందిన నస్రీన్‌కు ఆరేళ్ల క్రితం కర్ణాటకకు చెందిన ముజామిల్‌తో వివాహమైంది. అనంతరం వారు కెనడాకు వెళ్లిపోయారు. దంపతులకు నాలుగేళ్ల కూతురు ఉంది. కొన్ని నెలల తర్వాత భర్త చెప్పకుండా జర్మనీ వెళ్లిపోయాడు. దీంతో కెనడా నుంచి నస్రీన్ తన కూతురితో సహా భారత్‌కు రావాలంటే.. డాక్యుమెంట్లపై తండ్రి సంతకం లేకపోవడంతో వీసా సమస్యలు ఎదురవుతున్నాయి. జరిగిన సంఘటనపై న్యాయం చేయాలని కోరుతూ నస్రీన్ తల్లి సైదా ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందజేసింది. దీనిపై ప్రజావాణి ఇన్‌చార్జి జి.చిన్నారెడ్డి... సీఎంవో ముఖ్యకార్యదర్శి శేషాద్రి స్పందించారు. వారి ఆదేశాల మేరకు.. జర్మనీ, కెనడా, భారత్ ఎంబసీలకు, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖకు సచివాలయ ఎన్నారై విభాగం అధికారులు లేఖలు రాశారు. సమగ్ర దర్యాప్తు చేసి, వీలైనంతా త్వరగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో మాతా జాగరణ్

ముషీరాబాద్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్‌లోని భరత్ నగర్‌లో ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు జమాల్‌పూర్ నందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద మంగళవారం మాతా జాగరణ్ భజన, అఖండ జ్యోతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కార్పొరేటర్లు సుప్రియా నవీన్‌గౌడ్, పావని వినయ్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, హరిబాబు యాదవ్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహాలు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అఖండ జ్యోతి, కుంకుమార్చన, సామూహిక అర్చనలు నిర్వహించి అల్పాహారాన్ని పంపిణీ చేశారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకున్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అనంతరం అతిథులను జమాల్‌పూరి నందు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు శివాజీ, అయూష్, రమేష్‌రాం, బీఆర్ఎస్ నాయకులు సంగిశెట్టి రాజ్‌కుమార్, శివముదిరాజ్, బీజేపీ నాయకులు సదానంద్, విశ్వం, శ్రీధర్ పాల్గొన్నారు.



సత్కారం

బొల్లారం పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రవి కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి మంగళవారం ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రేమ్ కిరణ్, నవీన్, రవి తదితరులు.

- తిరుమలగిరి, ఆంధ్రజ్యోతి

ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



నీలిమను కలిసిన బుషారా హమీద

బేగంపేట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమ అన్నారు. మంగళవారం నీలిమను బేగంపేట మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బుషారా హమీద కలిశారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని నీలిమ కోరారు.

పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలి

- కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



గ్రేటర్ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

నేరేడ్‌మెట్ సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వినాయకనగర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని గ్రేటర్ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌కు కార్పొరేటర్ కాన్యం రాజ్యలక్ష్మి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రోడ్ల పనులు, కమ్యూనిటీ హాళ్లు, బండ చెరువు శుభ్రత, ఎస్ఎన్‌డీపీలో నాలాల విస్తరణ తదితర పనులకు నిధులు మంజూరు చేయాలని ఆమె విన్నవించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, సాయిసురేష్, గోపాల్ పాల్గొన్నారు.



లాల్‌బజార్ మహంకాళి దేవాలయం ప్రాంగణంలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే శ్రీగణేష్, మహంకాళి దేవాలయం సేవా కమిటీ అధ్యక్షుడు మురళీ ముదిరాజ్, రంగా రవీందర్ గుప్తా, రాజేందర్ సింగ్, మధు, నాగేష్, సుధాకర్, దుర్గప్ప తదితరులు



అడ్డగుట్ట టీచర్స్ కాలనీలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మాజీ మేయర్ బండ కార్తీకా రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న దృశ్యం



బౌద్ధనగర్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకురాలు మేకల కీర్తి తదితరులు



చిలకలగూడలో ఉత్తమ బతుకమ్మలకు మహిళకు బహుమతి, మెమొంటోలను అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షులు నాగులూరి సాయిబాబా తదితరులు

వైభవంగా బతుకమ్మ సంబరాలు

బౌద్ధనగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): బౌద్ధనగర్, చిలకలగూడలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీజేపీ యువ నాయకురాలు మేకల కీర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలతో బతుకమ్మలతో ఆడి పాడారు. చిలకలగూడ జీహెచ్‌ఎంసీ పార్కులో ప్రముఖ పారిశ్రామికవేత్త, గ్రేటర్ కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షులు నాగులూరి సాయిబాబా ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. పదకొండు ఉత్తమ బతుకమ్మలకు నాగులూరి సాయిబాబా బహుమతులు, మెమొంటోలను అందజేశారు. అనంతరం మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, అంజయ్య, వెంకట్, కేబుల్ శ్రీను, మనోహర్ బాబు, ఆంజనేయులు సతీష్, సంపత్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



అడ్డగుట్ట శాస్త్రినగర్ బస్తీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కరూర్ మైదాన్ వద్ద బతుకమ్మ సంబరాల్లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ బస్తీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చిలకలగూడ: యూత్‌లీగ్ క్లబ్ ఏర్పాటు చేసిన మండపంలో పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎ.ఆర్.కృష్ణ



తుకారాంగేట్ సాయినగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చిలకలగూడ: దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ రైల్ నిలయంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న అకౌంట్స్ విభాగం ఉద్యోగినులు